చదువుకు మించిన ఆస్తి లేదు

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

విద్యార్థులతో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబర్ 14 : చదువుకు మించిన ఆస్తి లేదని, ఉన్నత చదువులను అభ్యసిస్తే భవిష్యత్‌లో ఉన్నతంగా ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాగవరం బీసీ వసతి గృహం, పెద్దమందడి మండలం వెల్జార్ గ్రామంలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలల్లో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పలు చర్యలు చేపట్టిందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి భూమిపూజ చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నారని, అందులో భాగంగా భూమిపూజ చేశారు. 10వ వార్డులో ఉన్న డంపింగ్ యార్డు శ్మశాన వాటికను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్‌చైర్మన్ కృష్ణయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శంకర్ ప్రసాద్, మాజీ ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బాలచంద్రయ్య, రామచంద్రయ్య, ధనలక్ష్మి, అధికారులు ఉన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తా

● ఎమ్మెల్యే విజయుడు

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలం పుల్‌చౌర స్తా/అ యిజ/అలం పుల్ చౌరస్తా, డిసెంబర్ 14 : అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న గ్రామాల ప్రజా సమస్యలను పరిష్కరి స్తానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శనివారం ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కష్టాలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం అలంపూర్ నియోజకవర్గంలో ఇటిక్యాల మండలానికి చెందిన రమేశ్‌కి రూ. 27వేలు, వేముల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌కు రూ.27వేలు, హనుమక్కకు రూ.16,500 లు, సరోజమ్మకు రూ.18వేలు, అలాగే మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామానికి చెందిన పద్మావతమ్మకు రూ. 15 వేలు సంబం ధించిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వారికి అందజేశారు. అయిజ పట్టణంలోని కౌన్సిలర్ నాగమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు ఆమెను పరామర్శించారు. శనివారం పట్టణంలోని ఎస్సీ కాలనీలోని కౌన్సిలర్ స్వగృహానికి చేరుకుని ఆమె ఆరోగ్యం, యోగ క్షేమాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆరోగ్యం త్వరితగతిన బాగుపడి పట్టణంలోని వార్డుకు సేవలందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తెలంగాణ విద్యుత్ సంస్థలో 18 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ చేయించాలని ఎమ్మెల్యే విజయుడికి తెలంగాణ విద్యుత్ సంస్థ కాంట్రాక్టు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి, మంత్రుల వద్దకు ఈ సమస్యను తీసుకెళ్లి కార్మికులను రెగ్యులర్ పోస్టులో కన్వర్షన్ చేయించాలని ఎమ్మెల్యే తెలిపారు.

కార్యక్రమంలో నాయకులు సందీప్‌కుమార్‌రెడ్డి, ఆత్మలింగా రెడ్డి అంజి, రాముడు, బీసన్న, టీవీఏసీజే ఏసీ జిల్లా కన్వీనర్ రామకృష్ణ, జిల్లా చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వారి కల్యాణోత్సవం

స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన భక్తులు

మల్దకల్, డిసెంబర్ 14 : మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రంలో శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో వేద పండితుల మంత్రోచ్చరణమధ్య శ్రీలక్ష్మి, భూదేవి, వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వయంభూ లక్ష్మివేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన శ్రీనివాస, శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి కల్యాణోత్సవానికి గానూ ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వేడుకలను తిలకించారు. స్వామి వారికి బండ్ల జ్యోతి, సరితలు పట్టు వస్త్రాలు సమర్పించారు. లక్ష్మివేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామి వారి పుష్కరిణిలో తెప్పోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ఆలయం నుంచి శేష వాహనంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తూ హంస వాహనంపై పుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వేదపండితులు ప్రసన్నాచారి, ప్రమోదాచారి, మధుసూదనాచార్యులు, రమేశాచారి, రవిచారి, చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజా రెడ్డి విజయ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, తిమ్మారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరును రెవెన్యూ డివిజన్ చేస్తాం

● ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీహరి

ఆత్మకూరు/అమరచింత, డిసెంబర్ 14 : ఆత్మకూరును తప్పకుండా రెవెన్యూ డివిజన్ చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, న్యాయవాదులు, వ్యాపారస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నారాయణపేట జిల్లాలో మక్తల్, వనపర్తి జిల్లాలో ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కృషికి తాను కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉంచినట్లు, తానుకూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, అత్యుత్తమ పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహాన్ని ఆయన సందర్శించి పర్యవేక్షించారు. అనంతరం వార్డెన్ సుజాత ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అంతకుముందు హాస్టల్ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.

అమరచింత ఎస్సీ హాస్టల్‌ను ఎమ్మెల్యే శనివారం సందర్శించారు. నూతనంగా ప్రవేశపెట్టిన డైట్, మెనూను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు గంగాధర్ గౌడ్, తిప్పారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పరమేశ్, రహమతుల్లా, శ్రీనివాసులు, తుల రాజ్, తాసీల్దార్ షేక్ చాంద్‌పాషా, స్పెషల్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, ఎంఈవో బాలరాజు, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పరమేశ్, వార్డన్ చంద్రన్, అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

● జిల్లా వ్యాప్తంగా 25 పరీక్షా కేంద్రాలు ● హాజరుకానున్న 8,722 మంది అభ్యర్థులు
● పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ● ఎస్పీ తోట శ్రీనివాస రావు

అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ గుణశేఖర్

గద్వాల అర్బన్, డిసెంబర్ 14 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఆదివారం, సోమవారాల్లో జరగనున్న గ్రూప్-2 పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తోట శ్రీనివాస రావు శనివారం పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో 22, ఎర్రవల్లి చౌరస్తాలో 3 పరీక్షా కేంద్రాలు మొత్తం 25 కేంద్రాల వద్ద 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8722 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, అందుకు సంబంధించి ఐదు రూట్స్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలో ఉంటుందన్నారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, మీసేవా కేంద్రాలు మూసి వేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ తోట శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఏఎస్పీ గుణశేఖర్ గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి శనివారం గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద అవగాహన కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని, అభ్యర్థులు నిబంధనలు పాటిస్తున్నారా లేదా.. గమనించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు పాల్గొన్నారు.

రాజీతోనే సమస్యల పరిష్కారం

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుషా

అలంపూర్ : లోక్‌అదాలత్‌లో పాల్గొన్న జడ్జి, న్యాయవాదులు

గద్వాల అర్బన్, డిసెంబర్ 14 : రాజీతోనే కక్షిదారుల సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా న్యాయ సేవా సదన్ సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కుషా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు అవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో సివిల్ 4, క్రిమినల్ 7266, మోటారు ప్రమాద పరిహారం 2, భరణం 1, సైబర్ క్రైం ఏడు తదితర కేసులు ఇరువర్గాలను రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ మూర్తులు గంట కవితాదేవి, లక్ష్మి, పూజిత, ఉదయ్ నాయక్, పీపీలు సంజన, భవాని, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

4,943 కేసుల పరిష్కారం

వనపర్తి టౌన్, డిసెంబర్ 14 : వనపర్తి జిల్లావ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 4,943 కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా న్యాయమూర్తి ఎంఆర్ సునీత వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిమినల్ కేసులు 2,063, సివిల్ కేసులు 12, ప్రిలిటి కేషన్ కేసులు 2,168 మొత్తం 4,943 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు రజిని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌కుమార్‌యాదవ్, కార్యదర్శి బాలనాగయ్య, ఉత్తరయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

అలంపూర్‌లో..

అలంపూర్, డిసెంబర్ 14 : అలం పుల్ జ్యూడి షియల్ మెజిస్టేట్ ఫస్ట్‌క్లాస్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 3,387 కేసులు పరిష్కార మైనట్లు న్యాయసేవా ధికార సంస్థ చైర్మన్ న్యాయమూర్తి మిథున్ తేజ తెలిపారు. నేరస్తులు రాజీ కుదుర్చుకోవడంతో జరిమానా రూపంలో రూ.5,47,590లు కోర్టు ఖాతాలో జమ కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు ప్రకాశ్ చంద్ర, డివిజనల్ మేనేజర్ వినోద్‌కుమార్ సిన్హా, రిజనల్ మేనేజర్ సునీత, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్‌కుమార్, సీఐ రవి బాబు, ఎస్సైలు వెంకట స్వామి, చంద్రకాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు, డిసెంబర్ 14 : శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని ఆత్మకూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో 1,060 కేసులు పరిష్కారమయ్యాయి. ఇన్‌చార్జి మెజిస్ట్రేట్ జానకి నేతృత్వంలో మొత్తంగా 1,060 పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నచిన్న తప్పిదాలకు కేసులు పెట్టుకొని మీ సమయాన్ని, కోర్టు సమయాన్ని వృథా చేస్తున్నారన్నారు. కేసుల పరిష్కారంలో రాజీ మార్గమే రాజమార్గమని పేర్కొన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు దివాన్జీ అశోక్‌కుమార్, వై. విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది వై. తిప్పారెడ్డి, న్యాయవాది ముక్తేశ్వర్ పాల్గొన్నారు.

356 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

రేషన్ బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అయిజ, డిసెంబర్ 14 : అయిజ పట్టణానికి సమీపంలోని ఉప్పల క్యాంప్ అడ్డ రోడ్డులోని ఓ గోదాంలో 356 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి గస్తీ నిర్వహిస్తున్న ఎస్సై విజయ్‌భాస్కర్‌కు విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులతో కలిసి గోదాంపై దాడి చేయగా, 356 బస్తాలు (142 క్వింటాళ్ల) రేషన్ బియ్యం గుర్తించారు. బియ్యం అక్కడ ఎవరు నిల్వ చేశారని విచారించగా శాంతినగర్‌కు చెందిన భాస్కర్, పర మేశ్‌గా గుర్తించారు. శనివారం సివిల్ సప్లై ఎన్ ఫోర్స్‌మెంట్ డీటీ బ్రహ్మయ్యకు పోలీసులు సమాచారం అందించగా, బియ్యం నిల్వలను డీటీ పరిశీలించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డీటీ ఫిర్యాదు మేరకు శాంతినగర్‌కు చెందిన భాస్కర్, పర మేశ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని అయిజలోని సివిల్ సప్లై గోదాంలో భద్రపర్చినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఎర్రవల్లి చౌరస్తాలో..

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 14 : రేషన్ బియ్యం పట్టుకొని కేసునమోదు చేసిన ఘటన కోదం డాపూల్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నట్లు ఎస్సై స్వాతి తెలిపారు. ఎర్రవల్లి మండల పరిధిలోని బీ.వీరాపురం గ్రామం నుంచి శనివారం తెల్లవారుజాము 5:30 గంటల సమయంలో శ్రీకాంత్, గోపాల్ బొలెరో వాహనంలో బీ.వీరాపురంలో తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి షాద్‌నగర్‌లో అధిక ధరలకు విక్రయించేందుకు వెళ్తున్న సమయంలో కోదండా పూల్ పోలీసులు తనిఖీ చేసి 9క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న శ్రీకాంత్, గోపాల్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No 298 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD.,
...DISPUTANT/PETITIONET
And
N.Budya and Others
...OPPONENTS
NOTICE
4. K.Venatesh S/o K.Kondaiah, Aged: 36 years, Occ:Junior Asst., O/o Govt Polytechnic Collage at Jogulamba Gadwal town & Dist.
...Opponents No .all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On 28-12-2024 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

ఇండ్లు కోల్పోయిన వారికి ప్లాట్లు అందజేస్తాం

పెబ్బేరు, డిసెంబర్ 14 : పెబ్బేరు పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి శనివారం తెలిపారు. కలెక్టర్ సూచన మేరకు జూరాల ప్రధాన ఎడమ కాల్వ పక్కనున్న స్థలాన్ని రెండు రోజుల కిందట శుభ్రపరిచినట్లు వారు చెప్పారు. సుభాశ్ చౌరస్తా నుంచి అంబేద్కర్‌నగర్ వరకు రోడ్డు విస్తరణలో కొందరు ఇండ్లు, స్థలాలు కోల్పోయారని, వారికి న్యాయం చేసేందుకు ప్లాట్లను పంపిణీ చేయనున్నట్లు వారు వెల్లడించారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మానవపాడు, డిసెంబర్ 14 : ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని వారి కుటుంబానికి స్నేహితులు ఆసరాగా నిలిచారు. మానవపాడు మండలం కేంద్రానికి చెందిన కురువ నారాయణ కుమారుడు మధు ఇటీవల కర్నూల్ ప్రాంతంలోని కేసీ కెనాల్లో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. 1996 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు అందరూ కలిసి బాధిత కుటుంబానికి రూ.17,200 లు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు

అయిజ, డిసెంబర్ 14 : మల్దకల్‌లోని స్వయంభూ లక్ష్మివేంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి జాతర) బ్రహ్మోత్సవాలకు 25 ఆర్టీసీ బస్సులను నడుపుతోంది. గతేడాది బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులను దృష్టిలో ఉంచుకొని ప్రయాణంలో భక్తులు ఇబ్బందులు పడకుండా ఆర్టీసీ తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. గురువారం ఉదయం నుంచి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ అధికారులు నడుపుతున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మల్దకల్ బ్రహ్మోత్సవాలకు బస్సులు నడుపుతున్నారు. ప్రధానంగా గద్వాల డిపో నుంచి మల్దకల్- అయిజ, కర్నూల్ - అయిజ - మల్దకల్, రాయచూర్ - మల్దకల్, రాజోళి - మల్దకల్, ఎమ్మిగనూర్ - మల్దకల్, గద్వాల - మల్దకల్ - అయిజ ప్రాంతాలకు బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

అహింసా మార్గమే అత్యున్నతమైనది

సమావేశంలో మాట్లాడుతూ విజయ్‌కుమార్

పాన్‌గల్, డిసెంబర్ 14 : అహింసా మార్గమే అత్యున్నత మార్గమని విశ్రాంత జిల్లా విద్యాధికారి విజయ్‌కుమార్ అన్నారు. బాపుబాటలో సత్యశోధన పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మండలానికి చేరుకున్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయాలను పిల్లల్లో కలిగించాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పుస్తకపఠనం, చేనేత వస్త్రధారణ, మద్యపానానికి దూరం, ప్రకృతి పర్యావరణం, భారతీయ సంస్కృతి, సత్యం, అహింసామార్గం, నైతిక విలువలు మొదలైన లక్షణాలు అలవర్చుకోవాలని కోరారు. సమావేశంలో కవి నందిగామ కిశోర్, బసవరాజప్ప, ఉపాధ్యాయులు హైమావతి పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

గద్వాల అర్బన్, డిసెంబర్ 14 : గుర్తు తెలియని వాహనం ఢీకొన్ని ఓ మహిళ మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. గద్వాల టౌన్ ఎస్సై కల్యాణ్‌కుమార్ కథనం మేరకు జిల్లా కేంద్రంలోని గద్వాల నుంచి అయిజకు వెళ్లే రోడ్డుపై శుక్రవారం రాత్రి ఓ గుర్తు తెలియని మహిళను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో ఘటనా స్థలంలోనే మహిళ మృతి చెందింది. మహిళ వయస్సు సుమారు 45వయస్సు ఉంటుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతునట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భార్గవ్ (ఫైల్)

అయిజ, డిసెంబర్ 14 : చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు అయిజ పట్టణానికి చెందిన వడ్ల భార్గవ్ (30) గద్వాల ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయిజ పట్టణానికి చెందిన వడ్ల భార్గవ్, తన భార్య పల్లవి ఈ నెల 9వ తేదీన కర్నూల్ జిల్లా యాగంటి పుణ్యక్షేత్రంలో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అక్కడి భక్తులు గుర్తించి పోలీసుల సహకారంతో బనగానపల్లి అక్కడి నుంచి నంద్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. కోలుకున్న భార్గవ్, పల్లవిలను కుటుంబ సభ్యులు అయిజకు తరలించారు. శుక్రవారం భార్గవ్ ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. శనివారం పరిస్థితి విషమించి భార్గవ్ మృతి చెందినట్లు తెలిపారు. భార్గవ్‌కు భార్య, కూతురు వైష్ణవి ఉంది. భార్గవ్ మృతిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు.

గడ్డివాము దగ్ధం

ధరూరు, డిసెంబర్ 14 : విద్యుదాఘాతంతో గడ్డివాము దగ్ధమైన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. మండలంలోని మాల్‌దొడ్డి గ్రామంలో గొళ్ల ఆంజనేయులు పొలంలో పశువుల మేత కోసం ఏర్పాటు చేసుకున్న గడ్డి వాము షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు శనివారం సాయంత్రం అంటుకున్నది. గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా ఫైర్ ఆఫీసర్లు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అప్పటికే గడ్డివాము మంటలో పూర్తిగా కాలిపోవడంతో రైతు పూర్తి నష్టపోవడం జరిగింది. ఏడు ట్రాక్టర్ల గడ్డి దగ్ధమవ్వడం జరిగింది. కాలిపోయిన పశుగ్రాసం విలువ రూ.80వేల ఉంటుందని బాధితుడు వాపోయారు.

చిరిగిన గన్నీ బ్యాగులు

అయిజ రూరల్, డిసెంబర్ 14 : మండలంలోని చిన్నతాండ్రపాడు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన వడ్లను నింపడానికి చిరిగిన గన్నీ బ్యాగులను రైతులకు అంటగడుతున్నారని రైతులు ఆవేదనం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వరి ధాన్యంను ఆర బెట్టు కోవడానికి కూడా స్థలం లేదని ధాన్యం కొనుగోలు నిలిచిపోయిందని శనివారం రైతులు పేర్కొన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొను గోలు కేంద్రం వద్ద నిల్వ ఉంచడానికి స్థలం లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వం కొత్త గన్నీ బ్యాగులను రైతులకు అందించి ధాన్యం కొను గోలును వేగవంతం చేయాలని రైతులు కోరారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

● వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తి టౌన్/అలంపూర్/వడ్డేపల్లి/మల్దకల్/రాజోలి/రేవల్లి/ఖిల్లా ఘణపురం/గద్వాల, డిసెంబర్ 14 : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ కోసం ఎంతో ఖర్చు చేసి అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఇటీవల ప్రభుత్వం వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచిన నేపథ్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట వద్ద ఉన్న గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కొత్త కామన్ డైట్ మెనూ చార్ట్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా చదివి జీవితంలో రాణించాలని ఖిల్లాఘణపురం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి పౌష్టికాహార పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని గద్వాల కలెక్టర్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సమీకృత బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన యూనిఫాం డైట్ కార్యక్రమానికి కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మెనూ హ్యాండ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ వసతి గృహాల్లో నిర్ణయించిన మేరకు ప్రతి రోజూ డైట్ మెనూను పకడ్బందీగా అమలు చేయాలని అలం పుల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృ